RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:14 SATURDAY,JUNE 13,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :16 శనివారం, జూన్ 13, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భారతీయ సిబ్బంది నౌకపై దాడి..



-అమెరికాకు భారత్ మరోసారి గట్టి నిరసన

-48 గంటల్లో రెండోసారి అమెరికా దౌత్యాధికారిని పిలిపించిన భారత్

-ఒమన్ తీరంలో భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై దాడి

-గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికుల మృతి

-చర్చలు, దౌత్య పరిష్కారాల ద్వారానే ఉద్రిక్తతలు తగ్గాలని స్పష్టం

3 లో

## అతి త్వరలో యథావిధిగా సింగరేణి మెడికల్ బోర్డు

మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలి.

అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు చేపట్టాలి.

సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి

శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడి



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 12


సింగరేణి కార్మికులకు శుభవార్త. సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను - మిగతా2లో



## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది

- ఇటీవల పవన్ సభకు అనుమతి నిరాకరించిన తెలంగాణ ప్రభుత్వం
- శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమే అన్న రేవంత్
- ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక :తెలంగాణలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని, పవన్ మిగతా2లో



## భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

భారత నౌకలపై ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని ట్రంప్ ఆరోపణ

హర్మూజ్ జలసంధిలో ఈ ఘటన జరిగిందని వెల్లడి

శాంతి చర్చల నిబంధనలపై ఇరాన్ అబద్ధాలు చెబుతోందని విమర్శ

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ



తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం నాడు హెచ్ఐసీసీ నోవా టెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు -మిగతా2లో



## పర్యావరణ పరిరక్షణకే 'గ్రీన్ ఎనర్జీ'

-పాలేరు పరిధిలో రూ.37.38 కోట్లతో విద్యుత్ పనులు..

-మంత్రి పొంగులేటి

తెలంగాణ పత్రిక : పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్, విద్యుత్ నియంత్రికల (ట్రాన్స్‌ఫార్మర్ల) మరమ్మత్తు కేంద్రానికి మిగతా2లో



## సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు

- రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై మీనాక్షి నటరాజన్ పిటిషన్ కొట్టివేత 2
- ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- దేశంలో ప్రజాస్వామ్యానికి ఏం జరుగుతుందో ఈ ఘటనతో వెల్లడైందని వ్యాఖ్య

## హరీశ్ రావు ఆరోపణలు.. స్పందించిన మంత్రులు



### హరీశ్ రావుకు అక్కసు ఎందుకు?: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

తెలంగాణ పత్రిక : సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నామని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌కు తాము నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన మిగతా2లో

## యువ శక్తికి భృతి శక్తి

- ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.3,000 భృతి..
- ప్రభుత్వం రూ.2,000.. ట్రస్ట్ నుంచి అదనంగా రూ.1,000..
- యువత ఉపాధి లక్ష్యంగా మంత్రి వివేక్ కీలక నిర్ణయం..
- చెన్నూరులో నర్సింగ్ శిక్షణ కేంద్రానికి హామీ..






తెలంగాణ పత్రిక :యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుండే మంత్రి వివేక్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. యువత అభ్యున్నతే లక్ష్యంగా తీసుకుని వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో ఏటీసీల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నెలవారీ భృతి పెంపు నిర్ణయం తీసుకోవడం విశేషంగా నిలిచింది. యువత సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి వివేక్, -మిగతా2లో

## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి: కేటీఆర్ ఎద్దేవా

2



2

## 'అఖండ' కాంగ్రెస్ దిశగా అడుగులు?

- కాంగ్రెస్‌లోకి తిరిగి చేరే అంశంపై టీఎంసీ, ఎన్సీపీ-ఎస్పీ చుట్టూ చర్చ
- మమతా, శరద్ పవార్ విలీనానికి సిద్ధమంటూ నానా పటోలే వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతిపక్ష ఐక్యతకు కాంగ్రెస్ నేతల పిలుపు

## తెలంగాణలో 'ఎస్ఐఆర్'



3

రాజకీయ పార్టీల సహకారం కోరిన సీఈఓ

ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమావేశం

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది

-మొదటిపేజీ తరువాయి: పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించ డంపై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు. ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోం దన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమ ని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం నాడు హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్ అవకాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో కీలక రంగంగా లాజిస్టిక్స్‌ను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు

-మొదటిపేజీ తరువాయి: రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టులో చుక్కెదురైనప్పటికీ, ఇది తనకు ఎదురుదెబ్బ కాదని కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఏం జరుగుతోందో ఈ ఘటనతో బహిర్గతమైందని ఆమె వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సంస్థలపై గౌరవం ఉందని, అందుకే కోర్టు తీర్పుపై నేరుగా స్పందించనని తెలిపారు. ఈ పరిణామం తనను షాక్‌కు గురిచేయలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. ఎన్నికల కమిషన్ పనితీరుపై తమకు నమ్మకం లేదని, అయితే తమ న్యాయపరమైన వాదనలో ఎలాంటి బలహీనత లేదని ఆమె పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు వేసిన తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. నామినేషన్ తిరస్కరణకు గురైన తర్వాత, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. దీనిపై ఎన్నికల సంఘంలో పిటిషన్ ద్వారానే పరిష్కారం వెతుక్కోవాలని సూచించింది. 2022లో తెలంగాణలో నమోదైన ఒక క్రిమినల్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో జూన్ 9న రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే, రెండేళ్లకు పైగా శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల వివరాలు మాత్రమే వెల్లడించాల్సి ఉంటుందని, ఈ కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ఆమె తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

## యువశక్తికి భృతి శక్తి..

-మొదటిపేజీ తరువాయి: యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుండే మంత్రి వివేక్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. యువత అభ్యున్నతే లక్ష్యంగా తీసుకుని వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో ఏటీసీల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నెలవారీ భృతి పెంపు నిర్ణయం తీసుకోవడం విశేషంగా నిలిచింది. యువత సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి వివేక్, శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులు, శిక్షణను మధ్యలోనే వదిలివేయకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున నెలకు రూ.2,000 భృతి అందించడంతో పాటు, కాకా వెంకటస్వామి ట్రస్ట్ ద్వారా అదనంగా రూ.1,000 భృతి అందించనున్నట్లు ప్రకటించారు. దీంతో ప్రతి విద్యార్థికి నెలకు మొత్తం రూ. 3,000 భృతి లభించనుంది. సామాన్య కుటుంబాల నుంచి వచ్చే యువత ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నాణ్యమైన శిక్షణతో పాటు ఆర్థిక ప్రోత్సాహం కూడా అవసరమనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వివేక్ పేర్కొన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు పెరిగేలా అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. చెన్నూరు ప్రాంత యువత అవసరాలను గుర్తించి నర్సింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం కూడా యువతలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. యువత అభివృద్ధిని కేవలం హామీలకే పరిమితం చేయకుండా, ఆచరణాత్మక నిర్ణయాలతో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా మంత్రి వివేక్ గుర్తింపు పొందుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్న ఈ నిర్ణయం యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపనుందని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని స్థానికులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి వివేక్ ప్రకటించిన ఈ భృతి యువతకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, వారి కలలను సాకారం చేసుకునే దిశగా కీలక అడుగుగా నిలవనుంది.

# అతి త్వరలో యథావిధిగా సింగరేణి మెడికల్ బోర్డు

-మొదటిపేజీ తరువాయి: సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్ బెల్ట్ ప్రాంత శాసన సభ్యులు, మంత్రులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా మెడికల్ బోర్డు అంశాన్ని వారు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను వివరించారని చెప్పారు. ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియ ద్వారా నిజంగా అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావులేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం విషయంలో ప్రజా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోం దని, మెడికల్ బోర్డు ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి యాజమాన్యానికి సహకరించాలని కార్మికులకు సూచించారు. ఇటీవల కాలం వరకు కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు మంచిర్యాలలో శనివారం (ఈ నెల 13వ తేదీ) జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తెలియజేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించా రు. సింగరేణిలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మారుపేర్ల అంశం తమ దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు.. ఇందులో భాగంగానే ఈ అంశంపై న్యాయ పరమైన సలహా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిబంధనల మేరకు న్యాయ సలహా ప్రకారం సానుకూలంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి. అలాగే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామన్నారు. వీటిలో 555 ఎక్సటర్నల్ పోస్టులు ఉండగా 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్లైన్ పద్ధతిలో చేపట్టి వివాద రహితంగా అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించామన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200 మంది లబ్ధి పొందారని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకుభరోసా కల్పించేలా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా బ్యాంకులతో సంప్రదింపులు జరిపి ఇటీవలే సింగరేణి ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా కల్పించామన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా కార్మికులకు లాభాల వాటాను చెల్లించామని తెలియజేశారు. గత రెండేళ్లలో రూ.1500 కోట్లను లాభాల వాటా రూపేనా చెల్లించినట్లు వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్సు చెల్లిస్తున్నామని, 2023-24లో ఒక్కొక్కరికీ రూ.5,000 చొప్పున, 2024-25లో రూ.5,500 చొప్పున లాభాల బోనస్సు పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణిలో ప్రతీ ఉద్యోగికి అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో అన్ని ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ చేసేలా చర్యలు తీసుకోవడమే కాకుండా గోదావరిఖని లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు, డిపెండెంట్ పిల్లల వైద్య సేవల కోసం ఏటా రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కార్మికుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసినట్లు పేర్కొన్నారు. అందువల్ల సింగరేణి కార్మికుల పట్ల తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, వారి సంక్షేమం, ఉద్యోగ భద్రత మరియు వారి కుటుంబాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా సింగరేణిని బహుముఖంగా విస్తరించేందుకు, కొత్త బొగ్గు బ్లాక్లు సాధించేందుకు తద్వారా ఉద్యోగుల వారసులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతా యన్నారు. ఒడిశా నైనీ బ్లాక్ అనుమతులతోపాటు బొగ్గు ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వంలో తీసుకున్న ప్రత్యేక చొరవను గుర్తుచేశారు. రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లోనూ సింగరేణిని విస్తరించే దిశగా తాము ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే పోటీ మార్కెట్లో సింగరేణి నిల దొక్కుకోవాలంటే ఉత్పత్తి, ఉత్పాదకత పెరగాలని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# పర్యావరణ పరిరక్షణకే 'గ్రీన్ ఎనర్జీ'

-మొదటిపేజీ తరువాయి: శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్, విద్యుత్ నియంత్రికల (ట్రాన్స్‌ఫార్మర్ల) మరమ్మత్తు కేంద్రానికి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యుత్ రంగ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నియోజకవర్గ పరిధిలో రూ.37.38 కోట్లతో విద్యుత్ సరఫరా మెరుగుదలకు పనులు చేపట్టామని, రూ.9 కోట్ల వ్యయంతో మూడు సబ్‌స్టేషన్ల నిర్మాణాలు సాగుతున్నాయని వివరించారు. దశాబ్దాలుగా ఇళ్లపై నుంచి వెళ్తున్న హైటెన్షన్ విద్యుత్ లైన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఒకప్పుడు కరెంట్ కష్టాలతో రాత్రివేళల్లో పొలాలకెళ్లి రైతులు పాముకాట్లకు గురైన పరిస్థితులు ఉండేవని, నాటి ఉచిత విద్యుత్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వం రైతులకు నాణ్యమైన కరెంట్ అందిస్తోందని గుర్తుచేశారు

**అర్హులందరికీ సొంతింటి కల..**

అనంతరం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అదనంగా మరో 2 వేల ఇళ్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.

**రైతాంగానికి భరోసా..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా సంక్షేమ పథకాలను ఆపడం లేదని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, రైతు భరోసా సాయాన్ని ఎకరాకు రూ.12 వేలకు పెంచామన్నారు. దేశంలోనే రికార్డు స్థాయిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ కొనుగోలు చేశామని, తడిసిన ధాన్యాన్ని సైతం సేకరించి రైతులకు అండగా నిలిచామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. గడిచిన ఏడాది కాలంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల వైద్యం కోసం రూ.1,034 కోట్లు వెచ్చించామని, నిరుద్యోగుల కోసం 72 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టామని చెప్పారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్నందున, రైతులు స్థానిక వ్యవసాయ అధికారుల సూచనల మేరకే పంటలు సాగు చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు ఆరోపణలు.. స్పందించిన మంత్రులు

-మొదటిపేజీ తరువాయి: అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన.. తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. తమ శాఖల్లో తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకు అయినా తాము దేనికైనా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. ఈ అవినీతిపై చర్చించేందుకు మీరే డేట్ టైమ్ ఫిక్స్ చేయండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, బుక్స్ టెండర్‌లో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ.687 కోట్లు అని వివరించారు. రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకు? అని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా?.. ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

-మొదటిపేజీ తరువాయి: కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు. అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## 'అఖండ' కాంగ్రెస్ దిశగా అడుగులు?

-మొదటిపేజీ తరువాయి: దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామానికి వేదిక సిద్ధమవుతోందా? ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రాంతీయ పార్టీలను స్థాపించిన నేతలు మళ్లీ అదే గూటికి చేరబోతున్నారా? ఈ ప్రశ్నలే ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత సంక్షోభం, ఇటీవల జరిగిన వరుస రాజకీయ భేటీల నేపథ్యంలో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. ఈ అంశంపై ఎన్‌డీటీవీ తాజాగా ఓ ఆసక్తికర కథనాన్ని ప్రచురించింది. విలీన ఊహాగానాలకు బలం తృణమూల్ కాంగ్రెస్ తమ పార్టీలో విలీనం కానుందనే ప్రచారాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే ఖండించినప్పటికీ మహారాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నానా పటోలే చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ భావజాలానికి దగ్గరగా ఉన్న పార్టీలు మళ్లీ ఒక్కటయ్యే దిశగా ఆలోచిస్తున్నాయని, శరద్ పవార్, మమతా బెనర్జీ కూడా ఆ దిశగా అడుగులు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం పొత్తు కాదని, విలీనం స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని చెప్పడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. కాంగ్రెస్ నేతల సంకేతాలు ఇటీవల శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ కూడా కాంగ్రెస్ నుంచి విడిపోయిన చిన్న పార్టీలన్నీ తిరిగి కాంగ్రెస్‌లో కలవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయ పార్టీలన్నీ తిరిగి కాంగ్రెస్‌లో చేరి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపర్చాలని సూచించారు. అయితే ఈ వ్యాఖ్యలను ఆయా పార్టీలు అధికారికంగా సమర్థించలేదు. శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే మాత్రం "సమయం వచ్చినప్పుడు చూద్దాం" అని అన్నారు.

# తెలంగాణలో 'ఎస్ఐఆర్'...

**-మొదటిపేజీ తరువాయి :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) 2026 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయడమే కాకుండా, జాబితాలోని అవకతవకలను తొలగించి, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే తమ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో, జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ ప్రక్రియ విధివిధానాలను వివిధ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇంటింటి సర్వే, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, జూలై 31న ముసాయిదా జాబితా ప్రచురణ, అభ్యంతరాల పరిష్కారం, తుది జాబితా విడుదల వంటి వివిధ దశల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) జూన్ 25 నుండి జూలై 24 వరకు ఇంటింటి సర్వేను నిర్వహిస్తారు. అనంతరం స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అభ్యంతరాలు, విజ్ఞప్తుల స్వీకరణ ప్రక్రియ అనంతరం, పూర్తిస్థాయి పరిశీలన పూర్తి చేసి అక్టోబర్ 1న తుది జాబితాను విడుదల చేయనున్నట్లు సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. గత రెండు దశాబ్దాలలో రాష్ట్రంలో ఇంతటి సమగ్ర స్థాయిలో ఓటర్ల జాబితా ప్రక్షాళన జరగడం ఇదే మొదటిసారి. నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లు, చిరునామా మారిన వారిని జాబితా నుంచి తొలగించడంతో పాటు, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడమే ఈ ప్రత్యేక సవరణ ముఖ్య ఉద్దేశం. నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి విచారణ జరపకుండా ఏ ఒక్కరి పేర్లను జాబితా నుంచి తొలగించబోమని, ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని అధికారులు భరోసా ఇచ్చారు. పౌరుల సందేహాల నివృత్తికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## భారతీయ సిబ్బంది నౌకపై దాడి..

**-మొదటిపేజీ తరువాయి :** ఒమన్ తీరంలో భారతీయ నావికులు ఉన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు కొనసాగుతుండటంతో అమెరికా తీరు పట్ల భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. గత 48 గంటల్లో రెండోసారి ఢిల్లీలోని అమెరికా సీనియర్ దౌత్యాధికారిని విదేశాంగ శాఖ పిలిపించి అధికారికంగా నిరసన తెలిపింది. నిన్న జరిగిన ఘటనలో 20 మంది భారతీయ సిబ్బంది ఉన్న ఓ వాణిజ్య నౌక దాడికి గురికావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. అమెరికా అధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి భారత విదేశాంగ శాఖ తమ ఆందోళనలను నేరుగా తెలియజేసింది. గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందడంతో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. ఒమన్ తీర ప్రాంతంలో నాలుగు రోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న మూడు వాణిజ్య నౌకలను అమెరికా నౌకాదళం లక్ష్యంగా చేసుకుందని భారత ప్రభుత్వం వెల్లడించింది. భారత నావికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. సెట్టెబెల్లో నౌకపై దాడి జరిగిన వెంటనే అమెరికా అధికారులకు గట్టి నిరసన తెలిపినట్లు వెల్లడించారు. ఇలాంటి దాడులు వెంటనే ఆగాలని, సమస్యల పరిష్కారానికి యుద్ధం కంటే చర్చలు, దౌత్య మార్గాలే సరైనవని భారత్ స్పష్టం చేసిందన్నారు.

## భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్

**-మొదటిపేజీ తరువాయి :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న భారత నౌకలపై దాడులకు పాల్పడింది ఇరాన్ అని ఆయన ధ్వజమెత్తారు. ఇరాన్ డ్రోన్లతో దాడులు చేసిందని తెలిపారు. అదేవిధంగా, ఇరు దేశాల మధ్య సాగుతున్న శాంతి చర్చల నిబంధనల విషయంలో ఇరాన్ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత రాత్రి హర్మూజ్ జలసంధిలో భారత నౌకలపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఏ నౌకపై జరిగిన దాడి గురించి మాట్లాడుతున్నారో, మాట్లాడుతున్నారో, అందుకు తగిన ఆధారాలేమిటనే అంశాలను ట్రంప్ స్పష్టంగా పేర్కొనలేదు. ప్రస్తుతం ఇరాన్ నుంచి ఈ ఆరోపణలపై ఎటువంటి స్పందన రాలేదు. శాంతి చర్చలకు సంబంధించి ఇరాన్ వెల్లడిస్తున్న సమాచారానికి, వాస్తవ ఒప్పందాలకు పొంతన లేదని ట్రంప్ ఆరోపించారు. గత కొంతకాలంగా హర్మూజ్ జలసంధి కేంద్రంగా అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# నూతన అంగన్వాడి భవనం ప్రారంభం





**- చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీలే బలమైన పునాది**

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూరు, జూన్ 12:( తెలంగాణ పత్రిక):**

చిన్నారుల సమగ్ర అభివృద్ధి, గర్భిణీలు, బాలింతల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన నూతన అంగన్వాడి భవనాన్ని శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలే తొలి మెట్టుగా నిలుస్తాయని అన్నారు. బాలల విద్యా వికాసం, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార అందజేతలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్వాడీలలో అందించే ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్"ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా ,శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు , డిసిసి ప్రధాన కార్యదర్శి కమలాపురం రమేష్, మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ,మహిళలు, తల్లిదండ్రులు సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# మన చండూరు - మనం మార్చుకుందాం





**-అనే లక్ష్యంతో చండూరు వాళ్ల ప్రత్యేక కార్యక్రమం**

**-1వ వార్డులో విజయవంతం**

**చండూరు తెలంగాణ పత్రిక, జూన్ 12**

చండూరులోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "చండూరు వాళ్లు" చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం శుక్రవారం 1వ వార్డులో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా చండూరు వాళ్ల టీమ్ సభ్యులు 1వ వార్డులో పర్యటించి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల సమస్యలు, ఇంటి ముందున్న మోరీల సమస్యలు, పందుల బెడద, దుర్వాసనలు మరియు ఇతర ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని నమోదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను చండూరు వాళ్ల టీమ్ సభ్యులకు వివరించారు. అలాగే మీడియా ప్రతినిధులు కూడా ప్రజల అభిప్రాయాలను సేకరించి కార్యక్రమాన్ని కవర్ చేశారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చండూరు వాళ్ల ప్రతినిధులు తెలిపారు. ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, రాబోయే రోజుల్లో మిగతా వార్డుల్లో కూడా ఇదే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు వాళ్ల టీమ్ సభ్యులు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మల్లూరు లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్న పింగిళి శ్రీపాల్ రెడ్డిలి



**మంగపేట,జూన్12(తెలంగాణ పత్రిక)**

మంగపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారిని శుక్రవారం శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్యేల్సీ) పింగిళి శ్రీపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.అనంతరం గర్భాలయంలో శ్రీపాల్ రెడ్డి పేరిట అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర మహత్యం, స్వామి వారి విగ్రహ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు ఆశీర్వచనం చేసి, స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## చండూరు హై స్కూల్ కి అడ్మిషన్ల వెల్లువ



**చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 12**

చండూరు ఉన్నత పాఠశాల లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం అవుతున్నందువల్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వస్తుంది. అధిక సంఖ్యలో అడ్మిషన్లు పెరుగుతున్నాయి. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా చండూరు పరిసర గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. కస్తాల,అంగడిపేట, గుండ్రపల్లి, ఉడతల పెల్లి,పొనుగోడు తుమ్మలపెల్లి, శిరిదేపల్లి వంటి గ్రామాల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రధానోపాధ్యాయులు ఏ. కోటీశ్వర్ రెడ్డి చెప్పారు. బడిబాట కార్యక్రమంలో చండూర్ హై స్కూల్ ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమని, ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్చి ఉన్నతమైన విద్యను పొందవచ్చని పేర్కొన్నారు. బొమ్మరబోయిన చందు, వెంకటరెడ్డి, వీరేశం,పి. యాదయ్య, గంట వెంకటేశం, శ్రీను, యాదగిరి, రాపోలు యాదగిరి,రాజు, గిరి ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




**చేగుంట 12/06/2026 (తెలంగాణ పత్రిక)**

చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విజన్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో ఇబ్రహీంపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల హక్కుల పరిరక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజన్ ఎన్‌జీఓ జిల్లా కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని, ప్రతి బాలుడు విద్యను అభ్యసించే హక్కు కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. సి.ఎస్.ఎం యాదగిరి, సంజీవ్ బాలల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి మాట్లాడుతూ, బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.విజన్. ఎన్జీవో డిస్ట్రిక్ట్.కో . ఆర్డినేటర్ కె.రాజు, గ్రామ సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్. సిహెచ్ . శ్రీనివాస్, గ్రామకార్యదర్శి మాధవి మరియు.విజన్.సిబ్బంది సంజీవ్, యాదగిరి వార్డు సభ్యులు రాజు,నవీన్,రమ్య రాజు.అంగన్వాడీ టీచర్స్ బుజమ్మ, బాలక్ష్మి, ఆశ వర్కర్ రాజవ్వ, స్కూల్ టీచర్ సయ్యద్,పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు మరియు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి తరలింపు నిలుపుదలపై సిపిఎం హర్షం సహకరించిన పాత్రికేయ మిత్రులకు, అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు: గురజాల శ్రీధర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న మట్టి తరలింపును నిలిపివేయడంపై సిపిఎం పార్టీ హర్షం వ్యక్తం చేసింది. మట్టి దోపిడీకి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ చేపట్టిన నిరంతర పోరాటం ఫలితంగానే అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం పక్షాన నిలబడి మట్టి తరలింపును అడ్డుకోవాలని పలుమార్లు ప్రభుత్వ పాలకులు, అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల నేపథ్యంలో అధికారులు స్పందించి మట్టి తరలింపును నిలిపివేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సహకరించిన పాత్రికేయ మిత్రులకు, మట్టి తరలింపును నియంత్రించిన అధికార యంత్రాంగానికి సిపిఎం పార్టీ, రైతాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మట్టి అక్రమ తరలింపులకు అడ్డుకట్ట వేసి, సహజ వనరులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. జాతి సంపదైన మట్టిని పేద, మధ్యతరగతి రైతాంగ ప్రయోజనాలకు అనుగుణంగా పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక

విద్యాభ్యాసంలో వెనుకబడిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ, సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించ నున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు తెలిపారు. వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ సహాయ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పిల్లీ బాబురావు మాట్లాడుతూ, ట్రస్ట్ స్థాపన నుంచి విద్య, వైద్యం మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, అవసరమైన వారికి సహాయం అందించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని తెలిపారు. సమాజంలోని దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరింత మంది విద్యార్థులకు తోడ్పాటు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దాతలు ఇట్టే పూజ పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందించి ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు మద్దతు తెలిపినట్లు నిర్వాహకులు తెలిపారు. వారి సహకారంతో త్వరలోనే పెద్ద ఎత్తున నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ స్థాపకులు ఎద్దండి రాజు, సరళ, మల్కాపురం ప్రశాంత్, వాసాల హరిప్రసాద్, గోటే నవీన్ తదితరులు పాల్గొననున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

## విద్యుత్ షాక్ తో ఒకరి మృతి

ముధోల్: 12జూన్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని కోలి గల్లి కి చెందిన ముదుగుల సాయినాథ్ (40) అనే వ్యక్తి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. రూమొల్ల భూమేష్(ఎలక్ట్రానిక్ వర్కర్) తో సాయి మాధవ్ నగర్ కాలనీలో శుక్రవారం ఉదయం పనుల నిమిత్తం వెళ్లారు. దీంతో ముదుగుల సాయినాథ్ కు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురయ్యాడు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ లో ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

-పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు, జూన్ 12:





గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మకూరు, గూడెపాడు, అక్కంపేట, కటాక్షపూర్, కొత్తగట్టు, మల్కపేట, అగ్రంపహాడ్, నీరుకుళ్ల, పెంచికలపేట, చౌలపల్లి, లింగమడుగుపల్లి, నాగయ్యపల్లి గ్రామాలకు మంజూరైన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పెద్దాపురం గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, విద్యా సంస్థల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా గృహాలు మంజూరు చేస్తామని వెల్లడించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు ఆర్టీసీ సంస్థ ఆర్థికంగా బలోపేతం కావడానికి కూడా ఈ పథకం దోహదపడుతోందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) ఏర్పాటు చేస్తోందన్నారు. పెద్దాపురం గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నియోజకవర్గ విద్యా అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను మెరుగుపర్చేందుకు డైట్ చార్జీలను కూడా పెంచినట్లు వెల్లడించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల దైనందిన జీవితంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కోతుల బెడద నివారణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కమలాపురం రమేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ రాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, తనుగుల సందీప్ ,భయ్యా కుమారస్వామి, కిరీటి, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

-ఇండ్ల పురోగతిని అధికారులు పరిశీలించాలి
-గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం కావాలి
-లబ్ధిదారులు సమస్యలు పరిష్కరించాలి
-జిల్లాలో 2,834 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఏఈలతో సమావేశం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,798 ముగ్గు పోశామని, 5,014 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4,362 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,012 స్లాబ్ లెవెల్ లో, 2,834 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం కావాలని మండలానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి.. ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు లబ్ధిదారులకు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాలకు ఎక్కడా ఇసుక కొరత లేదని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు

-దాదాపు 8 నుండి 10 లక్షల ఆస్తి నష్టం.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 12





జగిత్యాల పట్టణంలోని స్థానిక మోచి బజార్ 40 వ వార్డులో గల రాచర్ల గంగాధర్ కు చెందిన పెంకుటి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురైఅగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో ఐదు లక్షల వరకు కుట్టు మిషన్లు, మరియు ఇతర సామాగ్రి కాలి బూడిదవ్వగా దాదాపు8 నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. ఈ ప్రమాదం సంభవించిన సమయంలో ఉదయం కావడం వలన ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు అందువలన పెద్ద ప్రమాదం తప్పింది. లేకపోతే ఇంకా పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం తోపాటు ప్రాణం నష్టం జరిగేది అని బాధితుడు వాపోతున్నాడు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని విన్నవించుకున్నాడు. ఇదిలా ఉండగా అగ్ని ప్రమాదం జరిగిన వీధిలోకి కనీసం ఫైర్ ఇంజన్ కూడా పోయే విధంగా రోడ్డు వెడల్పు లేకపోవడం ఇక్కడ గమనించాల్సిన అంశం. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి వారిది నిరుపేద కుటుంబం కావున తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి.. అని మాజీ మున్సిపల్ చైర్ పర్ ,స్థానిక కౌన్సిలర్ అడవాల జ్యోతి అన్నారు. బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని ఆమె బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# కొండచిలువ కలకలం

- అటవీశాఖ రెస్క్యూ
- జూ పార్కు తరలింపు

ఆత్మకూరు, జూన్ 12:( తెలంగాణ పత్రిక):



హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామం సమీపంలోని జాతీయ రహదారి పరిసర ప్రాంతంలో శుక్రవారం సుమారు ఏడు అడుగుల పొడవున్న కొండచిలువ సంచరించడం స్థానికంగా కలకలం రేపింది. దీనిని గమనించిన గ్రామస్థులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న హన్మకొండ అటవీశాఖ డిప్యూటీ రేంజర్ వై. కోటేశ్వర్‌రావు, హన్మకొండ జూపార్క్ వాచర్ అశోక్, ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ సభ్యుడు మారపెల్లి సునీల్ సంఘటన స్థలానికి చేరుకుని కొండచిలువను సురక్షితంగా పట్టుకుని జూపార్క్‌కు తరలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజర్ వై. కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ, కొండచిలువలు విషపూరితమైనవి కావని, సాధారణంగా మనుషులకు హాని చేయవని తెలిపారు. భయంతో వాటిని చంపడం చట్టవిరుద్ధమని, వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 ప్రకారం అలాంటి చర్యలకు గరిష్ఠంగా ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. వన్యప్రాణులు కనిపించినప్పుడు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి ఎన్నికల హామీలను అమలు చేసి సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

-కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఒ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.గ్రామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందిని 2వ పీఆర్సీలో గుర్తించాలని, జీఓ నెం.51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ, జిల్లా కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తక్షణమే దృష్టి సారించాలని అన్నారు. 2025 సంవత్సరంలో ప్రభుత్వం కార్మికుల వ్యక్తిగత వివరాల సేకరణ చేపట్టిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యానికి గురైన, సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.వారసులు లేని కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, కార్మికులందరికీ రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే మరణించిన కార్మికుల అంత్యక్రియలకు రూ.30 వేల ఆర్థిక సహాయం, పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఏఓ, డీపీఓ అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అక్కల అంజయ్య, లోకిని శ్రీనివాస్, కంసాని రవీందర్, సందేలా మహేష్, వరుకోలు మల్లయ్య, బత్తుల రమేష్, బెజగం శేఖర్, బాబు మర్రిగడ్డ, నాగరాజు కొత్తపల్లి, అశోక్ కట్కూరు, రామదాస్ పోతుగల్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా రామములోరి కళ్యాణం

తెలంగాణ పత్రిక చారకొండ

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరగడం విశేషం. అదే వేద విధముగా శుక్రవారం రోజున సీతారామచంద్రస్వామి కళ్యాణం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సందడి సీతారామరెడ్డి, మరియు ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం భక్తుల మధ్యలో మరియు చంద్రాయన్ పల్లి గ్రామ ప్రజల మధ్యలో ఘనంగా జరిపించారు. రాములోరి కళ్యాణాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం సందడి సీతారాం రెడ్డి కుమారుడు, కోడలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు.





సాయంత్రం స్వామివారి పల్లకి ఊరేగింపు.గట్టి ఇప్పలపల్లి కళాబృందంచే భక్తి కీర్తనలు,కోలాటాలతో స్వామి వారిని ఊరేగించారు. కార్యక్రమంలో వీరాంజనేయ కమిటీ చైర్మన్ సందడి సీతారాం రెడ్డి,పసుల శేఖర్ రెడ్డి,పసుల రాంరెడ్డి,సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్,ఉప సర్పంచ్ దేరంగుల వెంకటయ్య,మాజీ ఉప సర్పంచ్ సొప్పరి పర్వతాలు,గ్రామ పెద్దలు బాధగొని సాంబయ్య గౌడ్, సందడి అల్వాల్ రెడ్డి,సందడి కిష్టారెడ్డి,సందడి రఘుమా రెడ్డి,దేరంగుల అంజయ్య,యువకులు రేపని రమేష్ గడ్డమీది శ్రీను,కోట్ర వెంకటయ్య,సోప్పరి వెంకటయ్య,బాలచంద్రి, పీట్ల జంగయ్య, రేపని సహదేవ్, గ్రామ ప్రజలు, యువతి యువకులు, మహిళలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

-జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తాం.
-త్వరలో యూనియన్ సభ్యులకు ఐడి కార్డులు అందజేస్తాం.
-యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
-టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 12

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసి రాబోయే తరానికి ఆదర్శంగా నిలిచే విధంగా యూనియన్ కార్యక్రమాలు చేపడుతున్నామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలు ఉంటేనే జర్నలిస్టుల సంక్షేమం కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టి సక్సెస్ అవుతాం అన్నారు. జిల్లాలోని యూనియన్ సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేసే దిశగా పని చేస్తున్నామని, అందులో 70 శాతం కార్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగతా సభ్యుల వివరాలు త్వరగా పంపిస్తే ఈ నెలాఖరు వరకు ఐడి కార్డులు పంపిణి చేయనున్నట్టు వివరించారు. అక్రిడేషన్ కార్డుల పట్ల అపోహలు వద్దని, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందేలా యూనియన్ పక్షాన కృషి చేస్తామన్నారు. జిల్లాలో అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇంచార్జి డిపిఆర్వో వల్ల జాప్యం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని పత్రికలకు జివో ఆదారంగా 450 కి పైగా కార్డులు ఇవ్వడానికి కమిటి ఆమోదం తెలిపిందన్నారు. అర్హులకు కార్డు రాకపోతే కొట్లాడదాం కాని అనర్హులు మాత్రం కార్డు పొందరాదన్నారు. జర్నలిస్టులుగా సమాజం కోసం పని చేసే అర్హులైన వారందరికీ కార్డులను అందజేసేలా చూస్తామన్నారు.వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులందరికీ మొదటి విడత కార్డులు జారీ చేస్తారని వివరించారు. జిల్లాలో జర్నలిస్టుల కోసం శిక్షణా తరగతులు పెట్టుకోవాలని రాష్ట్ర కార్యవర్గానికి తెలిపామని, మీడియా అకాడమి తరుపున శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు.శిక్షణా తరగతులకు 50 నుండి 60 మంది జర్నలిస్టులే అర్హులు కావున జిల్లాలో 3 చోట్ల శిక్షణా తరగతులు కావాలని అకాడమీ చర్మెన్ ను కోరామని చెప్పారు. త్వరలోనే నియోజకవర్గాల వారీగా ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తాం అన్నారు. త్వరలో జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా అధికారులతో చర్చించామన్నారు. యూనియన్ కార్యవర్గ సభ్యులు కార్యక్రమాల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. యూనియన్ పక్షాన జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహిస్తాం అని అన్నారు. యూనియన్ ప్రాతినిధ్యం లేని మండలాలకు ప్రాతినిధ్యం ఇచ్చి ఈసి మెంబర్లను నియమించాలని సూచించారు. త్వరలో జిల్లా కార్యవర్గానికి ఉప కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సీనియారిటీ ఉన్న వారికి ఉప కమిటిల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి నెల జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరు కాని వారిని కార్యవర్గం నుండి తొలగిస్తాం అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని కలెక్టర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అన్ని మండలాల ఎం ఈ ఓలకు సర్క్యూలర్లు అందుతాయన్నారు. అదేవిధంగా యూనియన్ ను విచ్ఛిన్నం చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని హెచ్చరించారు. ఫీల్డ్ లో లేని వారిని యూనియన్ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. కార్యవర్గ సభ్యులందరూ యూనియన్ పటిష్టతకు విభిన్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, అల్లే రాము, లోక రమణా రెడ్డి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, శంకర్ గౌడ్, రఘుపతి రెడ్డి, హరీష్, నరేష్, సాజీద్, జమీర్ అలీ, గౌస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ప్రభుత్వం

-40 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన శ్రీహరిరావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (తెలంగాణ పత్రిక)

నిర్మల్,శుక్రవారం: నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది లబ్ధిదారులకు 10 లక్షల 40 వేలవిలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు, వైద్య చికిత్సలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోందని తెలిపారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు చెక్కులు అందుకున్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే తమ సమస్యలను గుర్తించి సహాయం అందించిన కూచాడి శ్రీహరిరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించాలి

-మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య

పాలకుర్తి/తొర్రూరు( తెలంగాణ పత్రిక)




ప్రతినిధి పున్నం సారయ్య : హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలిక కుటుంబాన్ని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు పరామర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ...బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడిని వెంటనే రిమాండ్‌కు పంపించి, పోక్సో చట్టంతో పాటు హత్యాయత్నం/హత్య కేసులు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత బాలిక భవిష్యత్ వైద్యం, పునరావాసం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు తమ మద్దతును కొనసాగిస్తాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన సహాయ సహకారాలు అందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

# పారిశుద్ధ కార్మికులకు సబ్బులు పంపిణీ

-మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు





చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 12

చండూరు మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో పారిశుధ్య సిబ్బందికి సబ్బులు, బెల్లం మరియు కొబ్బరి నూనె పంపిణీ చేశారు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బంది సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, వారి శ్రమ వల్లనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. , పారిశుధ్య కార్మికులు మున్సిపాలిటీ అభివృద్ధిలో అంతర్భాగమని, వారి సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్, మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ఎండ, వాన, చలి వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి ఆరోగ్యం, భద్రత,సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుధ్య సిబ్బంది మున్సిపాలిటీ చేపట్టిన ఈ సంక్షేమ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ సంక్షేమం పట్ల శ్రద్ధ చూపుతున్న చైర్మన్, కమిషనర్, ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల పారిశుద్ధ్య సేవలకు ఘన సన్మానం

-పదవీ విరమణ పొందిన కట్ట దుర్గయ్యను సత్కరించిన అంబేద్కర్ యువజన సంఘం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా 30 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన కట్ట దుర్గయ్యను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుర్ర కనకయ్య ఆధ్వర్యంలో దుర్గయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. మూడు దశాబ్దాల పాటు గ్రామ పరిశుభ్రత కోసం అంకితభావంతో పనిచేసిన దుర్గయ్య సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గ్రామ పారిశుద్ధ్య నిర్వహణలో దుర్గయ్య అందించిన సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. మంచి మనసుతో దుర్గయ్యను సన్మానించిన బుర్ర కనకయ్యను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందిన దుర్గయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తుడి లచ్చన్న

-ఖుషి వివాహ ఖర్చుల కోసం రూ.10 వేల సహాయం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక


రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన బొడ్డు దుర్గయ్య కుమార్తె బొడ్డు ఖుషి వివాహం ఈ నెల 18న జరగనున్న నేపథ్యంలో నిరుపేద కుటుంబానికి అండగా తుడి లచ్చన్న నిలిచారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న తుడి లచ్చన్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వివాహ ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తుడి లచ్చన్న మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయం అందించడమే తన లక్ష్యమని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల మోహన్, గ్రామ యువకులు, టీఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి కోసం చర్యలు

-సర్పంచ్ ఆధ్వర్యంలో కొత్త వాటర్ ఫిల్టర్ల ఏర్పాటు.. ట్యాంకుల శుభ్రత కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.గ్రామంలోని బాలవికాస్ కేంద్రంలో కొత్త వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ఫిల్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలుషిత నీటి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను నివారించేందుకు శుద్ధమైన నీటి వినియోగం ఎంతో అవసరమని పేర్కొన్నారు.అలాగే గ్రామంలోని తాగునీటి ట్యాంకులను ప్రత్యేకంగా శుభ్రం చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమం నిర్వహించారు. నీటి నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సర్పంచ్ ఆధ్వర్యంలో నిరంతరం కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. బాలవికాస్ కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన ఈ తాగునీటి సదుపాయంపై వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాలవికాస్ కేంద్రం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు లో మున్సిపాలిటీ భూమి స్వాధీనం

చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 12



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ చైతన్య వెంచర్‌కు సంబంధించిన లేఅవుట్ ఆమోదం సమయంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, ప్రజా ప్రయోజనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మొత్తం విస్తీర్ణంలో 10% భూమిని మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది. ఈ మేరకు 5042 గజాల భూమి చండూరు మున్సిపాలిటీకి అప్పగించబడింది. అయితే, కాలక్రమేణా మున్సిపాలిటీకి చెందిన ఈ భూమిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, తదనంతరం క్రయవిక్రయాలకు పాల్పడినట్లు గుర్తించబడింది. మున్సిపాలిటీ ఆస్తిగా ఉన్న భూమిని వ్యక్తిగత ఆస్తిగా చూపిస్తూ విక్రయాలు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో చండూరు మున్సిపాలిటీ అధికారులు సంబంధిత భూమికి సంబంధించిన రికార్డులు, లేఅవుట్ పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలించి, అక్రమ ఆక్రమణలను తొలగించి, సంబంధిత భూమిని మున్సిపాలిటీ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది.భవిష్యత్తులో మరల ఎటువంటి అక్రమ ఆక్రమణలు లేదా అనధికారిక క్రయవిక్రయాలు జరగకుండా ఉండేందుకు ఆ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయబడింది. అదేవిధంగా, ఇది చండూరు మున్సిపాలిటీకి చెందిన ఆస్తి అని స్పష్టంగా తెలియజేస్తూ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్యల ద్వారా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడం, ప్రజా ప్రయోజనాలను కాపాడడం ప్రభుత్వ భూములపై అక్రమ కార్యకలాపాలను నిరోధించడం లక్ష్యంగా చర్యలు చేపట్టబడ్డాయి. మున్సిపాలిటీకి చెందిన ప్రజా ఆస్తుల రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. కాబట్టి ఇటువంటి భూములపై ఎవరైనా అనధికారికంగా ఆక్రమణలు చేయడం, క్రయవిక్రయాలు నిర్వహించడం లేదా మున్సిపాలిటీ హక్కులకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.

# బెల్లంపల్లి మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏర్పాటు

-బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రత్నం సుకుమారి నియామకం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12 (తెలంగాణ పత్రిక)



బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రత్నం సుకుమారి, వైస్ చైర్మన్ గా సంగర్సు రవీందర్ రావు మరియు పాలకవర్గం నియమించడం జరిగినట్లు వ్యవసాయ మార్కెట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కె. సురేంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ సందర్భంగా నేడు బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీమతి రత్నం సుకుమారి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ని కలుసుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఇప్పటికే చైర్మన్ నియామకం పూర్తయిందని, త్వరలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, మార్కెట్ కమిటీ అభివృద్ధికి సుకు మారి సమ ర్థవంతంగా పని చేసి రైతు లు, వ్యాపా రులకు న్యాయం చేసే విధంగా కృషి చేయా లని ఆకాంక్షించారు. చైర్మ న్‌గా బాధ్యతలు స్వీకరిం చనున్న రత్నం సుకుమారి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకు ంటానని తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూడా నూతన చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ జడ్పిటిసి కారుకూరి రామచందర్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వసతి గృహానికి శంకుస్థాపన

-అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే

-గడ్డం వినోద్ వెంకటస్వామిలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12 (తెలంగాణ పత్రిక)



బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ మండల కేంద్రంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడబోయే మహాత్మ జ్యోతిబాపూలే నూతన వసతి గృహం నిర్మాణానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేసి, కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "విద్యార్థుల సంక్షేమం మరియు వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. నాణ్యమైన వసతి సదుపాయాలు కల్పించడం ద్వారా పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మరింత మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యం. ఈ నూతన వసతి గృహం విద్యార్థుల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది" అని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ ఎమ్మార్వో ఎంపీడీవో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

-తపస్ జిల్లాఅధ్యక్షులు, బోయినపల్లి ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 12



ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు న్సిటిఈ నిబంధనలకు అనుగుణంగా 2025 1,సెప్టెంబర్ లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడింది . దీనితో ఆందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్ వేశారు నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ ఆ రివ్యూలను కొట్టివేస్తూ 2028 ఆగష్టు 31 లోపు ఇన్ సర్వీస్ టీచర్స్ కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చినది. దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసే అవకాశం ఉంది.తెలంగాణ లో 30000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉంది., ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే.విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావన జరిగింది పూర్వం న్యాయ బద్దంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదు స్పష్టంగా పేర్కొనడం జరిగింది, తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ లో టెట్ అర్హత ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 1,2010 ఆర్టిఈ రూల్స్ అనుగుణంగా టెట్ నిబంధనలు చేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది.ఇది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుంది.గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారు.టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది., భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధన కు సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటిప్పుడు ప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది.పైగా ఎన్సీఈఆర్టీ, ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో, దీక్ష నిష్ఠ,లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు.తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుంటున్నారు. ఇది అసంబద్ద నిర్ణయంగా తపస్ అనేక మార్లు ప్రభుత్వాలకు నివేదించింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినేన్స్ తెచ్చి ఏప్రిల్ 1,2010 కన్న ముందు వేసిన నోటిఫికేషన్ ద్వారా నియమాలు అయినా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ను కోరుకుంటున్నాము.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంప్రభుత్వం ను ఒప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బోనగిరి దేవయ్య,సందేల్లి మలహర్రావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్, సారంగాపూర్ మండల అధ్యక్షులు జిక్కిలేటి శ్రీనివాసరావు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు రామకృష్ణ, జగిత్యాల మండల అధ్యక్షులు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

-అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. తంగళ్ళపల్లి మండలంలోని బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బుస్ర కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు, బైపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారం ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.30వేలు జిల్లా కలెక్టర్ .గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేసి.. అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్, సంబంధిత పాఠశాలల ఇంచార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తాలిపేరు ఎడమ కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి





**-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 12

దుమ్ముగూడెం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువతో పాటు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి సరఫరా, వైద్య సేవల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా వీరభద్రపురం గ్రామం పరిధిలోని తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను పరిశీలించిన కలెక్టర్, కాలువ పరిస్థితులు, నీటి ప్రవాహం, ఆయకట్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాళిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాల భూమికి సాగునీరు అందుతుండగా, ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో 34 డిస్ట్రిబ్యూటరీల ద్వారా సుమారు 21,100 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కాలువలో పెరిగిన గడ్డి, చెత్త, పూడికను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, సేవల నిర్వహణను పరిశీలించారు. ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీకి అనుసరిస్తున్న విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔషధ నిల్వల గదిని పరిశీలించి మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. అలాగే ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రిజిస్టర్లు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించారు. పాముకాటు, తేలు కాటుకు గురైన రోగులకు అవసరమయ్యే అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాముకాటుకు గురైన వ్యక్తికి అందించే చికిత్స విధానం, అనుసరించే వైద్య ప్రోటోకాల్‌పై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ అశోక్ కుమార్ ఇరిగేషన్ ఈ ఈ జానీ, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

**-రూ. 50 వేల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లి**
**-ఇద్దరు దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాబోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు. వారిలో ఇద్దరు దివ్యాంగులు. దివ్యాంగురాలైన సాగరిక, దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు. వారికి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు.కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు. ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది. కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. దీం తో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అదిక పీజులు వసూలుచేస్తూ్తన్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-విద్యాహక్కు చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి**
**-బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (తెలంగాణ పత్రిక)

విద్యా సంవత్సరం ప్రారంభమైన వేళ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతోంది. యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతుండటంతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతుంది అని, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలపై గుర్తింపు రద్దు చేయాలని ఇందుకు సహకరించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు -అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ఫీజు వివరాలని నోటీసుబోర్డు పై మరియు వెబ్సైట్లలో పూర్తిగా ప్రదర్శించాలి కాని కొన్ని విద్యా సంస్థలు( కార్పొరేట్ సంస్థలు కూడా) పాటించక పోవడం దారుణం అని,పేద బలహీనవర్గాల ప్రజలపై అధికంగా అడ్డగోలుగా ఇబ్బందులు గురి చేయడం అన్యాయమని అన్నారు,నిర్మల్ జిల్లాలో కూడా కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు అదిక పీజులు వసూలు చేస్తున్నారని,పుస్తకాలు బహిరంగంగా బ్లాక్ మార్కెటింగ్ చేయడం చూస్తుంటే ప్రభుత్వం పాలన గాలికి వదిలేశారు అని జగన్ మోహన్ విమర్శించారు.

**-భారీగా పెరుగుతున్న ఫీజులు కొన్ని ఉదాహరణలు:**



హైదరాబాద్‌లో: గ్రేటర్ హైదరాబాద్ ఉప్పల్‌లోని ఒక స్కూల్‌లో ఫీజును రూ. 76 వేల నుండి ఏకంగా రూ. లక్షకు (40% శాతం) పెంచారు. మరో స్కూల్‌లో నర్సరీ ఫీజే రూ. 71,800 కాగా, పైతరగతులకు రూ. 1.25 లక్షలుగా ఉంది. ఇంటర్నేషనల్ స్కూల్స్: అంతర్జాతీయ పాఠశాలల్లో నర్సరీ ఫీజులే రూ. 2.51 లక్షలు దాటాయి. సీబీఎస్ఈ స్కూళ్లలో ఏడాదికి రూ. 2.61 లక్షల నుండి రూ. 4.91 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ స్కూల్స్: ఖమ్మంలోని ఓ కార్పొరేట్ స్కూల్‌లో గత ఏడాది 8వ తరగతికి రూ. 42 వేలు ఉండగా,ఈ ఏడాది రూ. 15 వేలు పెంచి రూ. 56 వేలకు చేర్చారు. యూనిఫాం, పుస్తకాలు: ఒక పాఠశాలలో గత ఏడాది రెండు జతల యూనిఫాంకు రూ. 4,800 తీసుకోగా, ఈ ఏడాది రూ. 6,800కు పెంచారు. పుస్తకాలు, నోట్‌బుక్స్ కోసం అదనంగా రూ. 8 వేల నుండి రూ. 10 వేల వరకు వసూలు చేస్తున్నారు.

**-పక్క రాష్ట్రాల (తమిళనాడు) ఫీజుల నియంత్రణ విధానం:**

తమిళనాడు ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్ల దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని అమలు చేస్తోంది అని తెలంగాణ ప్రభుత్వం కూడా అదిక పీజులు నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.

**-తెలంగాణలో 'ఫీజు నియంత్రణ చట్టం' ఏమైంది?**

రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తెస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, అదింకా అమలుకు నోచుకోలేదు ఎందుకు అని ప్రశ్నించారు,వెంటనే పీజులు నియంత్రణ చేయాలని, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అడ్వకేట్ జగన్ మోహన్,చింతకుంట రాజేశ్వర్, చెరుకు రాజ్యం, లక్ష్మియాదవ్,పడిగెల రాజేష్, కాటంప్రభాకర్, క్లైమేట్ వెస్లీ, ప్యారమూర్ సాగర్, అబ్బాన్ లు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజేంద్ర నగర్ ప్రతినిధి, జూన్ 12,తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ జెడ్ పి హెచ్ ఎస్ 2005-2006 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సుల్తాన్ పల్లి బ్యూటీ గ్రీన్ రిసార్ట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయవర్ధన్, అర్జున్, అధ్యాపకులు సత్యనారాయణ, విష్ణు మూర్తి పాల్గొని విద్యార్థులతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పాలకరించుకొని సంతోషంగా గడిపారు.



# శ్రీశ్రీశ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయ చైర్మన్ గా చింతల మనోహర్ రెడ్డి

ఊర్కొండ జూన్ 12 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో వెలసిన ప్రసిద్ధ దేవాలయం కోరిన కోరికలు తీర్చు శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి వారి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ గా చింతల మనోహర్ రెడ్డిని నియమించినట్లు ఆలయ ఈవో సత్యచంద్రా రెడ్డి శుక్రవారం తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా ఊర్కొండపేటకు చెందిన తీర్మని లక్ష్మిదేవి, మ్యాకల శ్రీనివాసులు, బూర్గుపల్లి రవీందర్, వడ్డేమోని చిన్న బాలయ్య, చింతల మధుసూదన్ రెడ్డి, అరెడ్ల జయమ్మ, మొండేళ్ల రాజేష్ గుడిగానిపల్లి కి చెందిన చిదిరే ఆంజనేయులు మాధారంకు చెందిన గొడుప్పరి గణేష్ తిమ్మన్న పల్లి కి చెందిన గంజి జగదీశ్వర్ ఇప్పపహాడ్ కు చెందిన మాధారం శ్రీనివాస్ గౌడ్ నర్సంపల్లి కి చెందిన వాగుల్ దాస్ రమేష్ గౌడ్ గుండ్లగుంట పల్లికి చెందిన పర్వతం సునీతలను నియమించినట్లు ఈవో పేర్కొన్నారు ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ మండల మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ పాషా మండల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని భక్తులకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని తెలిపారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

**-న్యాయవాదులకు డి.ఎల్?.ఎస్?.ఏ. సెక్రటరీ రాజేందర్ సూచన**

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (తెలంగాణ పత్రిక):



లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ (డి.ఎల్?.ఎస్?.ఏ.) సెక్రటరీ రాజేందర్ కోరారు. మణుగూరు కోర్టులో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, చెక్కు బౌన్స్ తదితర కేసులను రాబోయే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని, దీని వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయని తెలిపారు. న్యాయవాదులు తమ వద్ద ఉన్న రాజీ చేయదగిన కేసులను గుర్తించి సంబంధిత కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చూడాలని కోరారు. న్యాయవాదుల సహకారంతో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో న్యాయ సేవా సంస్థ పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మణుగూరు కోర్టు జడ్జి కంభపు సూరి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాని గురు కృష్ణ, జనరల్ సెక్రటరీ వీర మధుసూదన్, న్యాయవాదులు కుర్మా విజయరావు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, వాసవి, రమేష్, సునీత, సుస్మిత, ప్రియాంకతో పాటు కోర్టు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలల భవనాల మరమ్మతు పనులపై సమీక్షించిన కలెక్టర్

కామారెడ్డి, జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మైనర్ రిపేర్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తన చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతిరోజూ సంబంధిత కళాశాలలను సందర్శించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బాన్సువాడ డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ అంజయ్య, కామారెడ్డి డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

-రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



(తెలంగాణ పత్రిక) నిజామాబాద్, జూన్ 12 :

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు మార్గనిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్ధాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రమాదాలకు కారణం అవుతున్న ఆక్రమణలను సంబంధిత శాఖలు సమన్వయంతో తొలగించాలని సూచించారు. పీ.ఎం రహ్ వీర్, పీ.ఎం రాహత్ కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆర్ అండ్ బీ ఈ.ఈ అజ్మీర, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఎన్.ఐ.సీ అధికారి మధు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, ఈ-దార్ మేనేజర్ హర్ష, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

– జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

(తెలంగాణ పత్రిక) జూన్ 12చివ్వెంల :


యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, సమాజానికి సేవ చేసే వనరుగా ఎదగాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చివ్వెంల మండల పరిధిలోని దురాజుపల్లి గ్రామ సమీపంలోని ప్రతిష్ట ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉందని, ఇందుకోసం పోలీస్ శాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అలాంటి యువశక్తి మాదకద్రవ్యాలకు బానిసైతే కుటుంబాలతో పాటు దేశ ప్రగతికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యల్లో డ్రగ్స్ ఒకటిగా మారిందని పేర్కొన్న ఆయన, మాదకద్రవ్యాల వ్యసనంతో యువత తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. వ్యసనాలకు బానిసైన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు కూడా సమాజానికి సవాళ్లుగా మారాయని ఎస్పీ పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అజాగ్రత్త వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. తక్కువ వడ్డీ రుణాలు, బహుమతులు, ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే సందేశాలను నమ్మి డబ్బులు పంపవద్దని ప్రజలకు సూచించారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని, వ్యసనాలకు గురైన వారిలో పరివర్తన తీసుకురావడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేష్, కనకరత్నం, బరోసా ఎస్ఐ మౌనిక, షీ టీమ్ ఎస్ఐ నీలిమ, పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం డాక్టర్ రామకృష్ణ,అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డాగా మాడుగులపల్లి రోడ్డు నిర్మాణం పనులు

-రోడ్డు పనులల్లో ఎంత అవినీతి జరుగుతున్న చూచి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు
-సిసి రోడ్లకు నీళ్ల (క్యూరింగ్) పోయని కాంట్రాక్టర్లు తొందర్లో దెబ్బతినే అవకాశం ఉందన్న స్థానికులు
-రోడ్డు మధ్యలో గుంత ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్న రోడ్డు నిర్మాణ పనులు
-మామూలు మత్తు లో ఊగిసలాడుతున్న అధికారులు ఇసుక బదులు కంకర పౌడర్ (డస్ట్) వినియోగం







లోపలడస్ట్ తో నింపేస్తున్న ఈ నాణ్యత లేని రోడ్లు

మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 12:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం చిరుమర్తి నుండి మాడుగులపల్లి గ్రామాలలో స్థానికంగా వేసే రోడ్డులో ఎక్కడ చూసినా నాసిరకంగా కనిపిస్తున్నాయి అక్కడి ప్రజలు వాపోతున్నారు. ప్రజాదనం తోవ తప్పుతుంది నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. అధికారుల పర్యవేక్షణ ఆటకెక్కింది మాడుగులపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులల్లో అవినీతికి నిలువుటద్దంగా మారింది. మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి పనులలో సాగుతున్న అక్రమాలు ఇప్పుడు మండలంలో చర్చనీయంగా మారాయి. రోడ్డు వేస్తున్న క్రమంలో సగానికి వదిలిపెట్టి రోడ్డు వేయటం వలన అక్కడ ప్రమాదాలు జరిగేటటువంటి అవకాశం చాలా వరకు ఉన్నది ఏదేమైనా రోడ్డు పటిష్టంగా ఉండాలంటే దాన్ని పునాది బలంగా ఉండాలి నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణంలో నిర్మిత మోతాదులో ఇసుకను వినియోగించి పనులు చేయాలి. కానీ ఇక్కడ కాంట్రాక్టర్లు ఆ నిబంధనలు వర్తించవు కాబోలు ఇసుక వాడితే ఖర్చు పెరుగుతుందని ఉద్దేశంతో దాని స్థానంలో నాణ్యతలేని కంకర పొడి (డస్ట్) ను విచ్చలవిడిగా వాడుతున్నారు. ఈ డస్ట్ తో రోడ్డు నిర్మిస్తే అది లోపల గట్టిదనాన్ని కోల్పోయి వాహనాలు రాకపోకలకు మరియు వర్షాలకు మొదలైన కొద్ది రోజులకి కృంగిపోతుంది కేవలం పైపైన రంగు పూసి మొదటి వర్షానికి కొట్టుకుపోవడం ఖాయమని స్థానికులు మండిప డుతున్నారు. ఇంజనీర్ అధికారులు పర్యవేక్షణ చూద్దాం అన్న ఎక్కడ చూసినా కనిపించదు. సిబ్బంది ఏం చేస్తున్నట్టు ఏ ఒక్కరు తనిఖీ చేసిన దాఖలాలు ఇంత వరకు లేవు అధికారులు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి కమిషన్ల మత్తులో మునిగితేలుతున్నారు. అందుకే ఈ అక్రమన బాహాటంగా జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజలు వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాడుగులపల్లి రోడ్డు పనులను తనిఖీ చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ బడి కేవలం పాఠశాల కాదు... పేదవాడి భవిష్యత్తుకు పునాది

భద్రాద్రి కొత్తగూడెం క్రైం జూన్ 11(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం అంటే ఒక భవనాన్ని కాపాడటం కాదు... సమాజంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, భవిష్యత్ తరాల ఆశలను కాపాడుకోవడం. ఒక పాఠశాల మూసివేయబడినప్పుడు మూసుకుపోయేది కేవలం ఒక గది తలుపు కాదు. అక్కడ చదవాలని కలలు కనే ఒక పేద విద్యార్థి ఆశలకు కూడా తాళం పడుతుంది. పేద కుటుంబంలో పుట్టిన పిల్లవాడికి ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో దశాబ్దాలుగా మార్గం చూపిస్తున్నాయి. ప్రభుత్వ బడి అంటే కేవలం గోడలు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు కాదు. అది సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించే వేదిక. ధనికుడి బిడ్డ అయినా, కూలీ కుటుంబానికి చెందిన బిడ్డ అయినా ఒకే తరగతి గదిలో కూర్చుని ఒకే అక్షరాన్ని నేర్చుకునే ప్రజాస్వామ్య ప్రదేశం. విద్య అనేది వ్యాపార వస్తువు కాదు... ప్రతి పౌరుడి హక్కు. కానీ నేటి పరిస్థితుల్లో విద్య రంగంలో పెరుగుతున్న వాణిజ్య ధోరణులు పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారాన్ని పెంచుతున్నాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడితే దాని ప్రభావం ఎక్కువగా సామాన్య కుటుంబాలపైనే పడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది విద్యార్థులు తర్వాతి కాలంలో శాస్త్ర



వేత్తలు, అధికారులు, నాయకులు, మేధావు లుగా ఎదిగారు. వారి విజయాల వెనుక ఉన్న ముఖ్యమైన ఆధారం అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలే. ప్రభుత్వ బడిని విమర్శించడం సులభం. కానీ దాన్ని మెరుగుపరచడం మన అందరి బాధ్యత. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఉపాధ్యాయుల గౌరవం, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెరిగితే ప్రభుత్వ విద్య మరింత బలపడుతుంది. ఒక దీపాన్ని ఆర్పేసి చీకటిని నిందించినట్లుగా, ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేసి వాటి నాణ్యతపై ప్రశ్నించడం సరైన పరిష్కారం కాదు. సమస్యలను గుర్తించి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ విద్యను మరింత శక్తివంతం చేయాలి. మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు వంటి పథకాలు పేద విద్యార్థులకు చదువును కొనసాగించే అవకాశం కల్పిస్తున్నాయి. ఇవి కేవలం సంక్షేమ కార్యక్రమాలు కాదు... విద్య ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే పెట్టుబడులు. ఒక గ్రామంలో పాఠశాల లేకపోతే దాని ప్రభావం ఆ గ్రామ భవిష్యత్తుపై పడుతుంది. పిల్లలు చిన్న వయసులోనే చదువుకు దూరమై కూలీ పనుల వైపు వెళ్లే ప్రమాదం ఉంటుంది. అందుకే ప్రతి గ్రామంలో మంచి ప్రభుత్వ పాఠశాల ఉండటం అత్యవసరం. ప్రభుత్వ బడిని కాపాడటం అంటే కేవలం ఉపాధ్యాయుడి ఉద్యోగాన్ని లేదా ఒక భవనాన్ని కాపాడటం కాదు. అది ఒక పేద కుటుంబం తన పిల్లల భవిష్యత్తుపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడటం. మన ఊరి బడి... మన పిల్లల భవిష్యత్తు. మన ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే సమానత్వం ఉన్న సమాజం నిర్మాణం అవుతుంది. అందుకే ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఎందుకంటే ఒక పాఠశాల వెలిగితే ఒక కుటుంబం వెలుగుతుంది... ఒక తరం మారుతుంది. బహుజన ఉద్యమ నాయకులు కురిమెళ్ళ శంకర్ పేర్కొన్నారు

## అంగన్‌వాడీలకు జీతాల్లేవు.. మహిళలను కోటీశ్వరులను చేస్తారా?

-పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి: బీఆర్ఎస్ బీసీ సెల్ జిల్లా నాయకులు భూపతి శ్రీనివాసరావు

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (తెలంగాణ పత్రిక):

రెండు నెలలుగా 62 వేల మంది అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు చెల్లించలేని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ బీసీ సెల్ జిల్లా నాయకులు భూపతి శ్రీనివాసరావు విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేసి మహిళల పట్ల తమకు గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల




సేవలను గుర్తించిన గత ప్రభుత్వం వారి హోదాను అంగన్‌వాడీ టీచర్లుగా ఉన్నతీకరించిందని భూపతి తెలిపారు. 2014లో అంగన్‌వాడీ టీచర్లకు రూ.4,200, సహాయకులకు రూ.2,200 వేతనం ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీచర్ల వేతనాన్ని రూ.13,650కు, మినీ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల వేతనాలను రూ.7,800కు పెంచామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18 వేల వరకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. 30 నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అప్‌గ్రేడ్ చేసిన మినీ అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి, అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని భూపతి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (తెలంగాణ పత్రిక):

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సహకరించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు మండలం సీతారాంపురం గ్రామంలోని ఇటుక బట్టీల యజమానులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. రాజేందర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతుందని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం,



రక్షణతో పాటు గౌరవప్రదమైన బాల్యం పొందే హక్కు ఉందని తెలిపారు.
చిన్నారులను పనిలో నియమించడం చట్టవిరుద్ధమని, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం ప్రకారం బాలలను పనిలో పెట్టుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అధికారులు సీతారాంపురం గ్రామంలోని ఇటుక బట్టీలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులు, వారి పిల్లల విద్యా స్థితిగతులు, బాల కార్మికులు ఉన్నారా అనే అంశాలపై వివరాలు సేకరించారు. ఇటుక బట్టీల యజమానులు, నిర్వాహకులు తమ వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ బాల కార్మికులను నియమించరాదని, కార్మికుల పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో యజమానులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం లేబర్ ఆఫీసర్ నాగరాజు, ఇటుక బట్టీల యూనియన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి కొండలరావు, ఇటుక బట్టీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు సన్నాహాలు





-మధ్యాహ్న భోజన నిర్వహణలో పరిశుభ్రతకు ప్రాధాన్యం
-విద్యార్థులకు సురక్షిత ఆహారం అందించడమే ధ్యేయం
-మధ్యాహ్న భోజన పథకం సమర్థ నిర్వహణపై ప్రధానోపాధ్యాయులు, వంట కార్మికులకు శిక్షణ
-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, సీతారాం

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 12 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించారు. వంట తయారీ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఆహార భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత నియమాలు, వంటశాల నిర్వహణ తదితర అంశాలపై వివరంగా సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వంట కోసం ఉపయోగించే బియ్యాన్ని శుభ్రమైన నీటితో బాగా కడగాలని, కూరగాయలను ఉప్పు కలిపిన నీటితో శుభ్రపరచాలని, పరిశుభ్రమైన పాత్రలు మరియు పరికరాలతోనే వంట చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్నూర్ ప్రధానోపాధ్యాయుడు సీతారాం మాట్లాడుతూ, వంట కార్మికులు విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, గ్లవ్స్, అప్రాన్ ధరించాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వంటశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో తయారైన ఆహారమే విద్యార్థుల ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల పరిశుభ్రత, విద్యార్థులకు సకాలంలో భోజనం అందించడం, ఆహార నాణ్యత పర్యవేక్షణ వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పాల్గొన్న వారు అభినందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 12:(తెలంగాణ పత్రిక):- వానాకాలం సమీపిస్తున్న వేళ సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యాధులను నివారించేదుకు వైద్యపరంగా సమాయత్తం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్ కోరారు. శుక్రవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు వ్యాధుల పట్ల ముందస్తు కార్యాచరణ తో రంగంలో దిగాలని కోరారు. అదే విధంగా పట్టణంలో పారిశుధ్య పనులపై ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని వారు సూచించారు. పట్టణంలో 48 వార్డులలో కొన్ని స్లమ్ ఏరియాలో ఉన్నాయని ఆ ప్రాంతాలలో పేద వర్గాలు ఎక్కువగా నివసిస్తున్నారని అధికారులు పర్యవేక్షించి అట్టి వార్డులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. వ్యాపార పరంగా మిర్యాలగూడ పట్టణం బాగా అభివృద్ధి చెందటం వల్ల ప్రతి నిత్యం ప్రజలు పట్టణానికి వాణిజ్య పరంగా సమీప గ్రామాల నుండి అధికంగా వస్తుంటారని వారు తెలిపారు. అవన్నీ దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలనివారు కోరారు. గృహాల నుంచి సుమారు 25 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తుండగా అందులో కొంత డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని వారు తెలిపారు. డంపింగ్ యార్డ్ లో చెత్త పేరుకు పోతుందని చెత్తను తగలబెట్టడం వల్ల వచ్చే పొగతో సమీప గ్రామాలలో వాతావరణం కలుషితం జరుగుతుందని దీన్ని మార్చాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. వానాకాలం కావడం వల్ల దోమల కారణంగా మలేరియా డెంగు వంటి వ్యాధులు ప్రభులే అవకాశం ఉండదని మురికి నీరు ఉన్నచోట దోమలు విజృంభిస్తాయని అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శులు మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, సిఐటియు నాయకులు ముత్యాల లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.






నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (తెలంగాణ పత్రిక) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 1 లక్షా 58 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, గోదాములకు తరలించినట్లు వివరించారు. 1 లక్షా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించినట్లు పేర్కొన్నారు. 30 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంట దిగుబడి రాగా, ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యాన్ని మరో మూడు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి, డబ్బులను ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయగలిగామని చెప్పార రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు ఎరువుల కొరత రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరూ కూడా యూరియా లభ్యతపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం 10734 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు వారి అవసరాన్ని బట్టి యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రత్యేకంగా ఒక పోస్టరును అందుబాటులో ఉంచుతామని, ఇందులో ఎరువుల ధరలు, తదితర వివరాలు ప్రదర్శించబడతాయని అన్నారు. రైతుల వద్ద ఎరువుల కోసం అధిక ధరలు వసూలు చేస్తే, 8977751754 నంబరును సంప్రదించవచ్చునని వివరించారు. ఎరువుల దుకాణదారులు, రైతుల వద్ద నుంచి అధిక డబ్బులు తీసుకోరాదని హెచ్చరించారు. అధిక డబ్బులు తీసుకునే దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇప్పటికే అధిక ధరలకు ఎరువులను విక్రయించిన పలు దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున, ప్రజలకు ఈ ప్రక్రియపై మీడియా మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి,మన కర్మల ప్రతిఫలమే

-లెక్చరర్ఉమాశేషా రావు వైద్య

కామారెడ్డి ,జూన్ 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) శని త్రయోదశి హిందు ధర్మం లో పవిత్రమైనది. ప్రతి నెల కృష్ణ పక్షము గా పేర్కొంటారు.శనిత్రయోదశి ప్రాముఖ్యత ఏమిటీ అంటే శని దేవుడు న్యాయదేవతగాప్రసిద్ధి.మనుషులు చేసిన పాపపుణ్యాలకుఅనుగుణంగాఫలితా లు ఇచ్చే దేవుడిగా ఆయననుభావిస్తారు.అందువల్ల కలిగేకష్టాలనుతగ్గించుకోవడానికి శని త్రయోదశి రోజు శని దేవునికి ప్రత్యేక పూజాలు చేస్తారు.శని త్రయోదశి రోజు భక్తులు ఉదయం స్నానంచేసి శు భ్రంగా ఉండి శని దేవాల యలకు వెళ్లి ప్రత్యేక పూ జలు చేస్తారు.నల్లునువ్వు లనూనెతోఅభిషేకం ,నూనె దీపంవెలిగించడం,నల్ల బట్టలు దానం చేయడం, కాకులకు,పేదలకుఆహారం పెట్టడం చేయడం వల్లశనిదోషాలుతొలిగిపోతా యనిభక్తులనమ్మకం. కొందరు భక్తులు ఉపవాసం ఉంటారు. దీని ద్వారా శరీ ర శుద్ధి మాత్రమే కాకుండ మనస్సు ప్రశాంతంగాఉం టుందిశనికృప పొందేందుకు వ్రతం చేయడం ఎంతో శ్రేయస్కరం.మొత్తంగా కేవలం పూజలురోజుమాత్ర మే కాదు, మనజీవితాన్ని సరిద్దిదు కునే ఆధ్యాత్మిక అవకాశంగా భావించాలి శని దేవుని అనుగ్రహం కోసం ధర్మ మార్గం లో నడు స్తూ మంచి పనులు చేస్తే మనజీవితంలోసుఖశాంతులు నెలకొంటాయి.



## విద్యార్థులకు సకాలంలో బుక్స్, యూనిఫార్మ్స్ అందించాలి

-కలెక్టర్‌కు టీజీవీపీ వినతి



కామారెడ్డి జిల్లా జూన్ 12 (తెలంగాణ పత్రిక): కామారెడ్డి జిల్లాలో 3 రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు అందించాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ3 రోజుల్లో స్కూళ్లు ప్రారంభం కానున్నాయి కానీ ఇంకా పాఠ్యపుస్తకాలు రాలేదు నోట్ పుస్తకాలు 50% అందుబాట్లో ఉన్నాయని అన్నారు యుద్ధప్రాతిపదికన పాఠశాలలు తెరిచే నాటికి పేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మొదటి రోజే బుక్స్, యూనిఫార్మ్, బ్యాగులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అతను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే లోపే జిల్లాలోని విద్యార్థులందరికీ 100% పూర్తి స్థాయిలో బుక్స్, యూనిఫార్మ్స్ బ్యాగుల పంపిణీ పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో టీజీవీపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ శోచనీయం

-కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి, జూన్12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వేసిన రాజ్యసభ నామినేషన్‌ను కుట్రపూరితంగా సాంకేతిక కారణాల తో ఎన్నికల కమిషన్ తిరస్కరించడం శోచనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేయగానే హడావిడిగా రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరించడం కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనమన్నారు ఒక మహిళ నేతను అందులోనూ బలహీన వర్గాల కోసం నిజాయితీ,నిబద్ధత కలిగి గాంధేయ మార్గంలో పోరాడే మహిళా నాయకురాలిని రాజ్యసభకు వెళ్లకుండా బీజేపీ అడ్డుకోవడం తగదన్నారు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించకుండా అపహాస్యం చేస్తూ కేంద్రంలో అధికారంలో ఉన్నామని ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం తగదన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని రాజ్యాంగం విలువలను కాపాడాలన్నారు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉన్నందున న్యాయ వ్యవస్థ పై నమ్మకముందని న్యాయం తప్పకుండా గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పని చేసిన రికార్డు మోదీ సొంతం

-భారత్ ను విశ్వ గురువుగా నిలబట్టడమే ఆయన సంకల్పం
-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి, జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పని చేసిన రికార్డు మోదీ సొంతం అని, దేశ లో అత్యధిక ప్రజాదరణ ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నే అని అన్నారు. భారత్ ను విశ్వ గురువుగా నిలబట్టడమే ఆయన సంకల్పం అని అందుకు ఆయన అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో అత్యధిక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది అదే విధంగా తెలంగాణ లో కూడా అధికారంలోకి వస్తుందనీ అన్నారు.

## కాకతీయ నగర్ కాలనీలో డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభించిన చైర్పర్సన్



కామారెడ్డి, జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వరదలపై ముందస్తు చర్యలు తీసుకుంటామని కామారెడ్డి మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి తెలిపారు. ఆమె పట్టణంలోని 14వ వార్డు కాకతీయ నగర్ కాలనీలో శుక్రవారం డ్రైనేజీ పూడికతీత, చెత్త తొలగింపు పనులను ప్రారంభించారు. ఛైర్పర్సన్ మాట్లాడుతూ గతేడాది కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి పట్టణంలోని రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ వర్షాకాలంలో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కామారెడ్డి మున్సిపాలిటీ ముందస్తుగా నడుం బిగించిందన్నారు. ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా, డ్రైనేజీలు సాఫీగా సాగేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. గతంలో కామారెడ్డి డిగ్రీ కాలేజీ గోడ కూలిపోయి కాకతీయ నగర్, ఎన్జీవోస్ కాలనీలో ఇళ్లలోకి వర్షం నీరు రావడం కారణంగా 14, 35 వార్డుల ప్రజలు నష్టపోయారని వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంత్ రావు, కౌన్సిలర్లు అంజాద్, నిట్టు గంగాధర్, నాయకులు గణేష్, రామ్మోహన్, మోతిలాల్, భూపతి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్నేహ మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచిన కిశోర బాలికలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సన్మానం



కామారెడ్డి ,జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ కిశోర బాలికల సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో హైదరాబాద్‌లోని పాత అసెంబ్లీ భవనంలో రాష్ట్ర స్థాయి స్నేహ మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలకు సంబంధించిన వివిధ సామాజిక అంశాలపై కిశోర బాలికలు చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా నుంచి రేఖ (రాజంపేట మండలం), సమంత (దోమకొండ మండలం), నైతిని (భిక్నూర్ మండలం), నవ్యశ్రీ (మాచారెడ్డి మండలం) పాల్గొన్నారు. వీరిలో నవ్యశ్రీ సోషల్ జస్టిస్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించగా, మిగిలిన బాలికలు పార్లమెంట్ సభ్యులుగా చర్చల్లో పాల్గొన్నారు. రేఖ దివ్యాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరంపై, నైతిని మద్యపాన నిషేధంపై, సమంత బాల్య వివాహాల నిర్మూలన , బాలికల విద్యాభివృద్ధిపై సమర్థవంతంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. వారి వాదన నైపుణ్యం, అంశాలపై అవగాహనకు ఆకర్షితులైన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న బాలికలను జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ సన్మానించి అభినందించారు. వారి ప్రతిభను గుర్తిస్తూ నోట్‌బుక్స్‌ను బహుమతిగా అందజేశారు. అలాగే బాలికల తల్లిదండ్రులను కూడా అభినందించారు. కిశోర బాలికలు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకుని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, దామోదర్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎంలు, ఏ పీ ఎంలు, సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బీజేపీ 'టిఫిన్ బైఠక్' కార్యక్రమం

ఇల్లంతకుంట జూన్ 12 తెలంగాణ పత్రిక



బీజేపీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో 'టిఫిన్ బైఠక్' నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. రేపటి 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమానికి సన్నాహకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు , నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లె ఉపసర్పంచ్ అనగోని అవినాష్, తిప్పారపు శ్రావణ్, మ్యాకల మల్లేశం తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తాశీ

-కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి గైన శ్రీనివాస్ గౌడ్

కామారెడ్డి, జూన్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గంలోత్వరలోనే గ్రామ, మండల కమిటీల విస్తరణ చేపడతామని తెలంగాణ రక్షణ సేన కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ గైని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవలే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కామారెడ్డి నియోజకవర్గ ప్రముఖ నాయకుడు గైన శ్రీనివాస్ గౌడ్తన తదుపరి రాజకీయ అడుగును స్పష్టం చేశారు. నూతనంగా ఆవిర్భవించిన తెలంగాణ రక్షణ సేన' పార్టీలో చేరిన ఆయనకు, పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు తనపై నమ్మకం ఉంచి ఇంతటి భారీ బాధ్యతను కట్టబెట్టినందుకు పార్టీ అధ్యక్షురాలు కవితమ్మకి గైన శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గైన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల పక్షాన వారి సమస్యలను పరిష్కరించుటకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజా సమస్యలను ప్రధాన ఎజెండాగా మార్చుకుని కవితమ్మ నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ రక్షణ సేన పార్టీ కామారెడ్డి నియోజక వర్గంలో ప్రభంజనం సృష్టించ బోతోందని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డి రైతాం గ సమస్యలపై, ముఖ్యంగా యూరియా యాప్ తిప్పల పై తాము క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడి నిరంతరా యంగా పోరాడ తామన్నారు. నియో జకవర్గంలోని ప్రతి గ్రామం మరియు మండలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పాత, కొత్త శ్రేణులను కలుపుకుంటూ త్వరలోనే బలమైన మండల కమిటీలను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తనను నమ్మి వచ్చిన ప్రతీ కార్యకర్తకు, నాయకుడికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కవితమ్మ ఆశయాలకు అనుగుణంగా కామారెడ్డి గడ్డపై సరికొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతామని ఆయన ఈ సందర్భంగా పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చుక్క సాయ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన సీనియర్ నాయకులు జొన్నల రాము, టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రెడ్డి పెట్ సతీష్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దిలీప్ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మహిళా నాయకురాలు షేక్ జైనాబ్, లింగాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి మండల మహిళా నాయకురాలు మమత, టిఆర్ఎస్ మాచారెడ్డి నాయకులు రెడ్డి పెట్ స్వామి పాల్గొన్నారు.

## సీసీఐ కూల్చివేత అక్రమం అన్యాయం

-డిసిసి డా:నరేష్ జాదవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 12 (తెలంగాణ పత్రిక)



ఆదిలాబాద్ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా జిల్లా కేంద్రంలో గతం లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిమెంట్ కర్మాగారం సిసిఐ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ బిజెపి నాయకులు సీసీఐ ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ఎంపీ ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు సీసీఐ ని శాశ్వతంగా తుక్కుగా మార్చేస్తున్నారని డిసిసి డా: నరేష్ జాదవ్ అగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాపం స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఎంపీల దే అని అయన అన్నారు.కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఏకపక్ష ధోరణితో స్థానిక మున్సిపాలిటీ బకాయిలు రూపాయలు 5 కోట్లు, విద్యుత్ బిల్లు 20 కోట్లు, స్థానిక అర్లి గ్రామ పంచాయతి బకాయిలు చెల్లించకుండా, స్థానిక ప్రభుత్వాన్ని చట్టాలని గౌరవించకుండా సీసీఐ ని స్క్రాప్ కి టెండర్లు పిలిచి కూల్చి వేత పనులు ప్రారంభించడం చట్ట విరుద్ధం అక్రమ అన్యాయమని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆదిలా బాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాజీ డిసిసి సాజిద్ ఖాన్ మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ మాధవ్ పటేల్,గిమ్మ దీపక్ మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు గౌలి సంజయ్ దేవిదాస్ చారీ అక్తర్ అలీ చంద్ర శేఖర్,మందకిని సంగీత,గుడి హత్నూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు దౌలత్ రావు ఆదిలాబాద్ కాంగ్రెస్ రూరల్ మండలం అధ్యక్షులు వెంకట్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి,డేరా కృష్ణా రెడ్డి,కౌన్సిలర్ లు జీషన్ మెహబూబ్,సర్పంచ్ లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలను ట్రోల్ చేస్తే సహించేది లేదు

-కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి, జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తనతో పాటు మహిళలపై అసభ్యకరంగా ట్రోల్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను శుక్రవారంకలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె కామారెడ్డి లో విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఉదయం నుంచి నాపై షబ్బీర్ అలీ అన్న కొడుకు షేరు అసభ్యంగా ట్రోల్ చేస్తున్నారన్నారు. మాటల్లో చెప్పలేని పదాలతో ట్రోల్ చేయడం దారుణమన్నారు. షబ్బీర్ అలీఇంకెన్ని రోజులు మీ అరాచకాలు సాగిస్తారు. షబ్బీర్ అలీఇంకెన్ని రోజులు మీ అరాచకాలు సాగిస్తారు షబ్బీర్ పని చేయడం చేతకాదుచేసే వారికి చేయనివ్వడం లేదు. పని చేస్తూ యాక్టివ్ గా ఉన్నవాళ్లను టార్గెట్ చేస్తారా అని నిలదీశారు. ఓ వైపు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి యువత సేవాభావంతో ముందుకు రావాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మోటివేట్ చేస్తుంటే మీరు మాత్రం కించపరుస్తూ నీచ రాజకీయాలు చేయడం శోచనీయం అన్నారు. చేస్తున్న సేవలు ప్రజలందరికీ తెలుసు కామారెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ గా ప్రస్తుతం యువ నాయకురాలిగా ప్రజలకు ఎలాంటి సేవ చేస్తున్నానో అందరికి తెలుసన్నారు. వృద్ధ మహిళలకు చేయూతనిస్తున్నా ఎవరైనా చనిపోతే జీసీఆర్ ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం, పేదింటి ఆడబిడ్డలకు పుస్తెమట్టెలు అందిస్తున్నాం, ఇటీవల జాబ్ మేళాతో యువత కు ఉద్యోగాలు కల్పించాం, ఇందిరమ్మ లబ్ధిదారులకు వంట సామగ్రి తదితర సాయం చేస్తున్నామన్నారు.

## ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటా మంత్రి కోమటిరెడ్డి





-తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అప్పన్న హస్తం అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మాడుగుల పల్లి//నల్గొండ//జూన్ 12:(తెలంగాణ పత్రిక):-

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన కట్ట ఝాన్సీ,చందు రెడ్డి లకు రూ 2.లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరి తల్లిదండ్రులు గతంలో చనిపోగా రెండు రోజుల క్రితం మాడుగులపల్లి మండల కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దగరికి ఆ యొక్క పిల్లలను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకొని వెళ్లి వారి యొక్క పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి ఆ యొక్క చిన్నారులకు ఇద్దరికీ చెరి ఒక లక్ష రూపాయలు చొప్పున పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేపించడం జరిగింది. అనంతరం ఫిక్స్ చేసిన ఆ యొక్క బాండ్లను ఆ చిన్నార్లకు అందివ్వడం జరిగింది. ఆ యొక్క చిన్నారులకు చదువుకు ఆయె ఖర్చు అంత తానే భరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆ పిల్లలకి ఎలాంటి అవసరం వచ్చిన తాను ముందుండి చూస్తానని వారికి హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లు శ్రీనివాస్ రెడ్డి కట్ట శ్రీనివాస్ రెడ్డి షేక్ ఉస్మాన్ నాగరాజ్ గౌడ్ మునుగొట్టి యాదయ్య తదితరులు ఉన్నారు.

# పాడుబడిన ప్రభుత్వ భవనాలు.. ప్రజలకు ప్రమాద ఘంటికలు నాచారం విజయలక్ష్మి







**-మేడ్చల్‌లో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలు**
**-అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్న వైనంలి**

మేడ్చల్, జూన్ 12(పీపుల్స్ డైరీ):-
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం, సంబంధిత శాఖల ఉదాసీనత కారణంగా మేడ్చల్ పట్టణంలోని పలు ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థుల చదువులకు కేంద్రంగా నిలిచిన ప్రభుత్వ పాఠశాల భవనాలు నేడు పాడుబడి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో ఫోరం ఫర్ ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని పాడుబడిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలను పరిశీలించారు. జిల్లా అధ్యక్షురాలు నాచారం విజయలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. మేడ్చల్ పట్టణంలోని అర్జున్‌వాడ ప్రాంతంలో రథంశాల సమీపంలో, అంగన్‌వాడీ కేంద్రం ఎదురుగా ఉన్న పాడుబడిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రతినిధులు సందర్శించారు. ఈ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని స్థానికులకు ఇబ్బందిగా మారిందని వారు పేర్కొన్నారు. మాజీ వార్డు సభ్యుడు గల్వ మహేష్ మాట్లాడుతూ, ఇళ్ల మధ్యలో ఉన్న ఈ భవనం రాత్రి వేళల్లో అసాంఘిక శక్తులకు నిలయంగా మారిందని ఆరోపించారు. చిన్నారులు, మహిళలు సంచరించే ప్రాంతంలో ఇలాంటి శిథిల భవనం ఉండటం ప్రజల భద్రతకు ముప్పుగా మారిందన్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతంలో అనధికారికంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులు కూడా ప్రజలకు మరో సమస్యగా మారాయని గల్వ మహేష్ తెలిపారు. బెల్ట్ షాపుల వల్ల యువత చెడు అలవాట్లకు బానిసలవుతు ఉండటంతో పాటు శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గుప్తా మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. పాడుబడిన ప్రభుత్వ భవనాలను వెంటనే తొలగించడం లేదా ప్రజా అవసరాలకు అనుగుణంగా పునర్వినియోగం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులు నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రమాదకరంగా మారిన భవనాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గుప్తా, జిల్లా అధ్యక్షురాలు నాచారం విజయలక్ష్మి, ఎం. లావణ్య, మేడ్చల్ విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, నర్సింహులు పటేల్, మాజీ వార్డు సభ్యుడు గల్వ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రతి చిన్నారికి విద్య -- ప్రతి చిన్నారికి బాల్యం" అనే లక్ష్యంతో బాల కార్మిక రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

**-బాలకార్మిక నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించిన**
**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మిక నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్యం అనేది ప్రతి చిన్నారి హక్కు అని, పిల్లలు విద్యను అభ్యసిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచే యాలని, హోటళ్లు, దుకాణాలు, పరిశ్రమలు, ఇతర వ్యాపార సంస్థల్లో బాల కార్మికులను నియమి ంచకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ను పనులకు పంపకుండా




పాఠశాలలకు పంపాలని, బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రతినిధులు, పౌర సమాజం భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. "ప్రతి చిన్నారికి విద్య -- ప్రతి చిన్నారికి బాల్యం" అనే లక్ష్యంతో బాల కార్మిక రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# గంగ వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వెంటనే ప్రారంభించాలి: బీజేపీ డిమాండ్

**-తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**

మేడ్చల్, జూన్ 12(తెలంగాణ పత్రిక):-
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గంగ వెంచర్‌లో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, గంగ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన అనేక మంది కుటుంబాలు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ఆందోళన చెందుతునా ్నరని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పునఃప్రారం భించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.






ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ దాసు, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, కార్యదర్శి బండి విష్ణు, సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్ వంజరి, మహిళా నాయకులు తోట అనిత, అనిత, నాయకులు బొజ్జ వంశీ రెడ్డి, జకట బాబు రాజు, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌలికర్, పురుషోత్తం, మల్లికార్జున్, ఎన్.ఎస్. గౌడ్ తదితరులు పాల్గొన్నారు.బిజేపీ నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని, గంగ వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వ్యవహారాన్ని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# రైతులందరికీ పారదర్శకంగా ఎరువుల సరఫరా

**-జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

(తెలంగాణ పత్రిక) జూన్ 12 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :
జిల్లాలోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు 'యూరియా బుకింగ్ యాప్'ను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఈ యాప్‌లో నమోదు చేసుకుని,యూరియాను ముందస్తుగా బుక్ చేసుకొని కొనుగోలు చేయవచ్చని ఆయన సూచించారు.ఈ యాప్ ద్వారా కౌలు రైతులు, పట్టా పాసు పుస్తకం లేని రైతులు సైతం తమ మొబైల్ నంబర్ సహాయంతో సులువుగా నమోదు చేసుకుని యూరియా పొందే అవకాశం కల్పించినట్లు సూచించారు.గత సంవత్సరం పంట నమోదులో రిజిస్టర్ కాని ఎన్ డి ఎస్ ఒ పీ పీ భూముల రైతులు,తమ పరిధిలోని మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలని,తద్వారా తమ సాగు విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు.గతంలో నమోదు చేసిన మొబైల్ నంబర్‌లో మార్పులు ఉన్నా,లేదా యాప్ వినియోగంలో సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నంబర్‌ను నవీకరించుకోవాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లా వానకాలం-2026 సీజన్ నిమిత్తం 45,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాల కోసం హైదరాబాద్‌లోని వ్యవసాయ సంచాలకులకు సరఫరా ప్రణాళికలు పంపినట్లు వివరించారు. జిల్లాకు ఇప్పటివరకు 27,227 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా,ప్రస్తుతం జిల్లాలో 23,233 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.కాగా, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 23,723 మంది రైతులు 95,645 బ్యాగులను బుక్ చేసుకోగాఅందులో 79,365 బ్యాగుల కొనుగోలు పూర్తయిందని వెల్లడించారు.రైతుల సౌకర్యార్థం యూరియా మొబైల్ యాప్ ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని,యాప్ వినియోగంపై ఏవైనా సందేహాలు ఉంటే ఉదయం 10:00 నుండి సాయంత్రం 05:00 గంటల లోపు టోల్ ఫ్రీ నెంబర్ 1800-123-7157 ను సంప్రదించవచ్చని సూచించారు.ఇతరత్రా ఎలాంటి సమస్యలు తలెత్తినా జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ 8977742855 కు ఫోన్ చేసి రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెండవ విడత ఇందిరమ్మ గృహాల మంజూరులో అర్హులైన వారి నీగుర్తించా

**-ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**



కామారెడ్డి, జూన్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు , ఉపాధి హామీ సిబ్బంది లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల గుడిసెలు ఉన్నవారి ఎంపిక నిమిత్తమై అర్హులైన వారికి ఇట్టి ఇందిరమ్మ ఇల్లు మంజూరు నిమిత్తం సంబంధిత ఇందిరమ్మ కమిటీ మరియు సర్పంచులు యొక్క ఆమోదంతో ఇల్లు మంజూరు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని దృఢ సంకల్పంతో ఉందో ప్రతి పేదవానికి ప్రతి గుడిసె ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు నిమిత్తం సర్వే చేసి జిల్లా కలెక్టర్ మంజూరు నిమిత్తం సమావేశంలో సమీక్షించడం జరిగింది. మరియు ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఉపాధి హామీ ద్వారా వచ్చు రూపాయలు లబ్ధిదారుల యొక్క జాబ్ కార్డు ప్రకారం అంచనాలు వేసి మంజూరు తీసుకోవాల్సిందిగా సంబంధిత ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించడం జరిగింది గ్రామంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి కలుషితం కాకుండా పారిశుధ్య విషయంలో తగు జాగ్రత్త తీసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది. ఇట్టి సమావేశంలో అందరు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్ లో హాజరైనా రు.

# నంగునూరు శివారులో శాసన స్థంభం గుర్తింపు

నంగునూరు, జూన్ 12(తెలంగాణ పత్రిక):
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శాసన స్థంభాన్ని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ శుక్రవారం గుర్తించారు. నంగునూరు గ్రామ శివారులో పప్పు సురేందర్ రెడ్డికి చెందిన వ్యవసాయ భూమిలో దీనిని గుర్తించినట్లు కొలిపాక శ్రీనివాస్ వెల్లడించారు. తెల్ల గ్రానైట్ రాయితో చెక్కిన ఈ స్తంభం మీద నలువైపులా మహావీరుని



శిల్పాలు చెక్కి ఉన్నాయి. జైన శిల్పాల పైన సూర్య, చంద్రుల శిల్పాలు చెక్కి ఉన్నాయి. ఇందులో అక్షరాలు చెదిరిపోయి అచ్చు తీయడం కుదరలేదని శ్రీనివాస్ తెలిపారు. ఈ స్తంభం మూల స్థంభం అని చెప్పారు. దానిపైన అక్షరాలు చూశామని స్థానిక గొర్రెల కాపరులు తెలిపారు. నంగునూరులో లభించిన ఏకైక శాసనం చెదిరి పోవడం దురదృష్టకరమని శ్రీనివాస్ అబిప్రాయపడ్డారు. దీని శైలి ఆధారంగా ఇది చాళుక్యుల కాలానికి చెందినదని నిర్ధారించ వచ్చునని చెప్పారు. నంగునూరు ఒక పెద్ద జైన కేంద్రం అని చెప్పడానికి మరొక ఆధారం ఈ శాసన స్థంభమని పేర్కొన్నారు.

# ఈనెల 14న గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

**-సీత్యాతండసర్పంచ్ ఉమాదేవి- వెంకన్న**



మాడ్గులపల్లి//నల్గొండ//జూన్ 12:(తెలంగాణ పత్రిక):-
మాడ్గులపల్లి మండలంలోని సీత్యాతండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం పూర్తిచేసుకున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం భవనాన్ని ఈనెల14ఆదివారం ప్రారంభించనున్నట్లు. సీత్యాతండ గ్రామపంచాయతీ సర్పంచ్, రాయరపు ఉమాదేవి-వెంకన్న తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సీత్యాతండ గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,లతో పాటు వివిధ హోదాలలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధు లు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. సీత్యా తండ గ్రామ పంచాయితీ, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



మాడ్గులపల్లి//నల్గొండ//జూన్ 12:(తెలంగాణ పత్రిక):-

పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం లో విశాలమైన తరగతి గదులు, ప్రాంగణంతో కూడిన ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్హత అనుభవం అంకితభావం కలిగిన ఉపాధ్యాయులతో ఉచిత నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి తెలిపారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల ఏకరూప దుస్తులతో పాటు సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన ఫర్నిచర్ విడివిడిగా పరిశుభ్రమైన వ్యక్తిగత మరుగుదొడ్లు డిజిటల్ బోర్డులతో డిజిటల్ విద్యా బోధన కంప్యూటర్ విద్య సైన్స్ ల్యాబ్ క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు ప్రతినెల క్విజ్ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేకతలను నిర్వహించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి లక్షలాది ఫీజులు కట్టి అప్పుల పాలు కాకుండా తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, రాంబాబు, చంద్రశేఖర్, శ్రీనివాస్, సాయికుమార్, స్వాతి, లతో పాటు గ్రామస్తులు షేక్ గూడుబీ, షేక్ లతీఫ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ పారదర్శకంగా ఎరువుల సరఫరా

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

(తెలంగాణ పత్రిక) జూన్ 12 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :



జిల్లాలోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు 'యూరియా బుకింగ్ యాప్'ను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఈ యాప్‌లో నమోదు చేసుకుని,యూరియాను ముందస్తుగా బుక్ చేసుకొని కొనుగోలు చేయవచ్చని ఆయన సూచించారు.ఈ యాప్ ద్వారా కౌలు రైతులు, పట్టా పాసు పుస్తకం లేని రైతులు సైతం తమ మొబైల్ నంబర్ సహాయంతో సులువుగా నమోదు చేసుకుని యూరియా పొందే అవకాశం కల్పించినట్లు సూచించారు.గత సంవత్సరం పంట నమోదులో రిజిస్టర్ కాని ఎన్ డి ఎస్ ఓ పీ పీ భూముల రైతులు,తమ పరిధిలోని మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలని,తద్వారా తమ సాగు విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు.గతంలో నమోదు చేసిన మొబైల్ నంబర్‌లో మార్పులు ఉన్నా,లేదా యాప్ వినియోగంలో సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నంబర్‌ను నవీకరించుకోవాలని సూచించారు.నెట్‌వర్క్ ఇబ్బందులు లేదా మొబైల్ సిగ్నల్ సరిగ్గా లేని ప్రాంతాల రైతులు, తమ సమీపంలోని రైతు వేదికల వద్దకు వెళ్లి యూరియా బుక్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా వానకాలం-2026 సీజన్ నిమిత్తం 45,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాల కోసం హైదరాబాద్‌లోని వ్యవసాయ సంచాలకులకు సరఫరా ప్రణాళికలు పంపినట్లు వివరించారు. జిల్లాకు ఇప్పటివరకు 27,227 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా,ప్రస్తుతం జిల్లాలో 23,233 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.కాగా, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 23,723 మంది రైతులు 95,645 బ్యాగులను బుక్ చేసుకోగాఅందులో 79,365 బ్యాగుల కొనుగోలు పూర్తయిందని వెల్లడించారు.రైతుల సౌకర్యార్థం యూరియా మొబైల్ యాప్ ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని,యాప్ వినియోగంపై ఏవైనా సందేహాలు ఉంటే ఉదయం 10:00 నుండి సాయంత్రం 05:00 గంటల లోపు టోల్ ఫ్రీ నెంబర్ 1800-123-7157 ను సంప్రదించవచ్చని సూచించారు.ఇతరత్రా ఎలాంటి సమస్యలు తలెత్తినా జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ 8977742855 కు ఫోన్ చేసి రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-బడిబాటలో భాగంగా గొల్లపల్లిలో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం
-అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం, యూనిఫాంల పంపిణీ
-కిష్టంపేటలో పూర్వ ప్రాథమిక పాఠశాల పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక





ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు, అందిస్తున్న బోధనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల ప్రవేశాలను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని గొల్లపల్లిలో రెండు సంవత్సరాల క్రితం మూతపడిన ప్రాథమిక పాఠశాలను శుక్రవారం పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అదే పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, వారికి యూనిఫాంలను పంపిణీ చేశారు.అలాగే కిష్టంపేటలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఆటల పరికరాలు, బొమ్మలను పరిశీలించి, ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా నమోదైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పుస్తకాలు, నోట్‌బుక్‌లు, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఉంటుందని, పిల్లలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుతో పాటు ఆటల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ రాధ, విద్యాశాఖ అధికారులు వినయ్ కుమార్, సతీష్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలపై డీఈఓకు బిఆర్ఎస్వీ వినతిపత్రం

-విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు: కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 12, తెలంగాణ పత్రిక



ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తాగునీటి సమస్యలు, మరుగుదొడ్ల కొరత, తరగతి గదుల సమస్యలు విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను విస్మరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అయితే విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతదూరమైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు మట్టే శ్రీనివాస్, అరెల్లి వినయ్, సదుల శేఖర్, అనుముల శివ, శశి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి



-సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి..
-కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా
-జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం

తెలంగాణ పత్రిక జూన్ 12 కరీంనగర్ ప్రతినిధి :

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-2010 అమలు, ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతుల జారీ ప్రక్రియపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులను సంబంధిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో తనిఖీలు చేయాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అనుమతులను పరిశీలించిన అనంతరం మాత్రమే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసీలు) జారీ చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు నెలల లోపల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్ప్‌లైన్ ద్వారా ఇతరత్రా ఇబ్బందులు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలు, సాంకేతిక సమస్యలు, అనుమతుల అంశాలపై మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రైవేట్ వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-2010 ప్రకారం అన్ని వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్ పొందడం ద్వారా వైద్య సేవల నాణ్యత, పారదర్శకత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీరామ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి మహేష్ కోశాధికారి నీలిమా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143